# ఇండోర్ పిచ్ రేటింగ్ మార్పు



## బిసిసిఐ వినతిపై స్పందించిన ఐసిసి

**ముంబై,మార్చి27(సమసమాజం):** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన మూడో టెస్టు వేదిక ఇండోర్ పిచ్ రేటింగ్‌ను ఐసీసీ మార్చింది. బీసీసఐ అభ్యర్థన మేరకు ఇండోర్ పిచ్ రేటింగ్‌ను ఐసీసీ సవరించింది. గతంలో ఇచ్చిన 'పూర్' రేటింగ్‌ని సవరించి 'బిలో యావరేజ్'గా మార్చింది. ఈ మేరకు ఐసీసీ జనరల్ మేనేజర్ వసీం ఖాన్, ఐసీసీ మెన్స్ క్రికెట్ కమిటీ సభ్యుడు రోజర్ హర్పర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇండోర్ పిచ్ అధ్వాన్నంగా ఉందని చెప్పి..ఐసీసీ మూడు డీ మెరిట్ పాయింట్లు విధించిన ఐసీసీ దిగొచ్చిం ది. బీసీసీఐ సమర్పించిన ఇండోర్ టెస్టు పుటేజీ పరిశీలించిన అత్యున్నత క్రికెట్ మండలి అప్పీల్ ప్యానెల్ పిచ్‌ను 'బిలో యావరేజ్'గా ప్రకటించింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడో టెస్టు కేవలం మూడు రోజుల్లోనే ముగిసింది. పిచ్‌పై బంతి విపరీతంగా టర్న్ కావడంతో రెండు రోజుల్లోనే 30 వికెట్లు పడ్డాయి. ఇందులో 25 వికెట్లు స్పిన్నర్లకే దక్కాయి. ఈ పిచ్ పై విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో మ్యాచ్ రిఫరీ సిఫార్సు మేరకు ఈ పిచ్ కు ఐసీసీ పూర్ రేటింగ్ ఇచ్చింది. అంతేకాదు స్టేడియం ఖాతాలో మూడు డీమెరిట్ పాయింట్లు కూడా చేర్చింది. అయితే దీనిని బీసీసీఐ సవాలు చేసింది. దీనిపై స్పందించిన ఐసీసీ రేటింగ్ మార్చింది. పూర్ బదులు సగటు కన్నా తక్కువ రేటింగ్ ఇచ్చింది. అంటే డీ మెరిట్ పాయింట్ల సంఖ్య 3 నుంచి ఒకటికి తగ్గింది. ఇండోర్ టెస్టులో ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో గెలిచింది. మూడో రోజు లంచ్ లోపే ఆట ముగియడంతో మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్ ఐసీసీకి రిపోర్ట్ చేశాడు. పిచ్ చాలా పొడిగా ఉంది. బ్యాటర్లకు.. బౌలర్లకు సమానంగా సహకరించలేదు. మొదటి నుంచే స్పిన్నర్లకు అనుకూలించిందని తెలిపాడు. దీంతో ఇండోర్ పిచ్ అధ్వాన్నంగా ఉందని ఐసీసీ పేర్కొంది. అంతేకాదు మూడు డీమెరిట్ పాయింట్లు కూడా విధించింది. ఐసీసీ నిర్ణయంపై బీసీసీఐ అప్పీల్ చేసింది. దీంతో ఐసీసీ ప్యానెల్ పూర్ రేటింగ్ నుంచి బిలో యావరేజ్ రేటింగ్ ఇచ్చింది.

# ఐపిఎల్‌కు సిద్దం అవుతున్న ధోనీ

## స్టేడియంలో కుర్చీలకు పెయింగ్ వేసిన డైనమెట్

**చెన్నై,మార్చి27(సమసమాజం):** ధనాధన్ క్రికెట్‌కు రంగం సిద్దమవుతోంది. మార్చి 31 నుంచి ఐపీఎల్ 2023 మ్యాచుల్లో మొదలవుతాయి. ఇప్పటికే అన్ని జట్లు ప్రాక్టీస్ మొదలుపెట్టేశాయి. అటు చెన్నై కూడా ప్రాక్టీస్ మొదలు పెట్టింది. కెప్టెన్ ధోనికిది చివరి ఐపీఎల్ కావడంతో..ఎలాగైనా టైటిల్ సాధించి..ధోనికి ఘనమైన వీడ్కోలు పలకాలని చెన్నై ఆటగాళ్లు భావిస్తున్నారు. అయితే ప్రాక్టీస్ లో భాగంగా ఎంఎస్ ధోని కాసేపు ఎంఏ చిదంబరం స్టేడియంలో గడిపారు. స్టేడియంలో కుర్చీలకు ధోని పెయింటింగ్ వేశారు. కుర్చీలకు బ్లూ, పసుపు రంగులు వేశాడు. కలర్ క్యాన్లతో కుర్చీలకు ధోని రంగుల వేస్తున్న వీడియోను చెన్నై సూపర్ కింగ్స్ ట్విట్టర్‌లో షేర్ చేసింది. దీంతో ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అయింది. ఈ వీడియోకు అతి తక్కువ సమయంలోనే మూడు లక్షలకు పైగా వ్యూస్ వచ్చాయి. సుమారు 20 వేల మందికి పైగా లైక్ చేశారు. 2019 తర్వాత తొలిసారి మళ్లీ చెన్నైలో ఐపీఎల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. చిదంబరం స్టేడియంలో ఏప్రిల్ 3వ తేదీన తొలి మ్యాచ్ జరగనుంది. అయితే టోర్నీ తొలి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో చెన్నై తలపడనుంది. చిదంబరం స్టేడియంలో లక్నో జట్టుతో చెన్నై ఫస్ట్ మ్యాచ్ జరుగుతుంది.



# సౌతాఫ్రికా టీ ట్వంటీలో పరుగుల వరద


## రెండు జట్లు కలిపి 517 పరుగులు అత్యధిక స్కారు

**సెంచూరియన్,మార్చి27(సమసమాజం):** పరుగుల జడివాన.. కాదు.. కాదు.. సునామీ. ఫలితంగా రికార్డులు వెల్లువెత్తాయి. దక్షిణాఫ్రికా –వెస్టిండీస్ మధ్య ఆదివారం జరిగిన రెండో టీ20 ఇందుకు వేదికైంది.గెలుపు ఎవరిదన్నద ఇపక్కన పెడితే ఇరు జట్లు కలసి పరుగులు పారించాయి. 258 రన్స్ చేసి గెలుపు ధీమాలో ఉన్న కరీబియన్లకు సౌతాఫ్రికా ఓపెనర్ డికాక్ సూపర్ సెంచరీతో షాకిచ్చాడు. తొలుత 20 ఓవర్లలో వెస్టిండీస్ 258/5 స్కోరు చేసింది. జాన్సన్ చా÷–ల్గ÷స్ (46 బంతుల్లో 10 ఫోర్లు, 11 సిక్స్‌లతో 118) మెరుపు సెంచరీ కొట్టాడు. కైల్ మేయర్స్ (27 బంతుల్లో 51), షెప్పర్డ్ (41 నాటౌట్) చెలరేగారు. ఇక డికాక్ (44 బంతుల్లో 9 ఫోర్లు, 8 సిక్స్‌లతో 100) ఆకాశమే హద్దుగా చెలరేగగా..అతడికి హెన్‌డ్రిక్స్ (28 బంతుల్లో 68) సహకరించాడు. దాంతో 18.5 ఓవర్లలోనే ఆతిథ్య జట్టు 259/4 స్కోరుతో తిరుగులేని విజయం అందు కుంది. తద్వారా అత్యధిక లక్ష్యాన్ని ఛేదించిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. రెండు జట్లు కలిపి ఓ టీ20 పోరులో 517 పరుగులు అత్యధిక స్కారు చేశాయి. రెండు జట్లు కలిసి 35 సిక్సర్లు బాదాయి. ఓ ఇంటర్నేషనల్ టీ20లో ఇవే అత్యధిక సిక్సర్లు. తొలి పది ఓవర్లలో అత్యధిక (149) రన్స్‌తో దక్షిణాఫ్రికా ప్రపంచరికార్డు నెలకొల్పింది.



# కోల్‌కతా కెప్టెన్‌గా నితీశ్ రాణా

**కోల్‌కతా,మార్చి27(సమసమాజం):** మార్చి 31న ఐపీఎల్ 2023 ప్రారంభం కానున్న నేపథ్యంలో నితీష్ రాణాను కోల్‌కతా నైట్ రైడర్స్ తాత్కాలిక కెప్టెన్‌గా నియమించింది. వెన్నునొప్పి కారణంగా రెగ్యులర్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ దూరం కావడంతో అతని ప్లేస్ లో నితీష్ రానా నియమించింది. శ్రేయస్ అయ్యర్ అందుబాటులో లేకపోవడంతో ముందుగా సునీల్ నరైన్ లేదా శార్దూల్ ఠాకూర్‌లలో ఎవరైనా ఒకరికి జట్టు బాధ్యతలు ఇస్తారని వార్తలు వచ్చాయి. అయితే దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీకి నాయకత్వం వహించిన అనుభవం ఉన్న రాణాకే ఫ్రాంచైజీ మద్దతు ఇచ్చింది. అయితే ఐపీఎల్ 2023 సీజన్ లోని కొన్ని మ్యాచ్ లకు శ్రేయస్ అందుబాటులో ఉండే అవకాశం ఉందని తెలిపింది. 2018 నుండి నితీష్ రాణా కోల్‌కతా నైట్ రైడర్స్ తరుపున ఆడుతున్నాడు. నితీష్ రాణా ఐపీఎల్‌లో ఇప్పటివరకు 91 మ్యాచ్‌లు ఆడి 27.96 సగటుతో 2181 పరుగులు చేశాడు. అతను అత్యధిక స్కోరు 87. 15 హాఫ్ సెంచరీలు చేశాడు.








# చరణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన పవన్

రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సినీ, రాజకీయ ప్రముఖులు చరణ్‌కు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అభిమానులు అయితే చిరంజీవి ) బ్లడ్‌బ్యాంక్, చరణ్ ఇంటి దగ్గర సందడి చేసారు. ఈ నేపథ్యంలో పవన్‌కల్యాణ్ చెర్రీకి శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. అంతర్జాతీయ స్థాయి ప్రశంసలు పొందేలా ఎదిగిన రామ్‌చరణ్‌కి ప్రేమపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. స్నేహభావంతో మెలిగే చరణ్ మరెన్నో విజయాలు అందుకొని ఎదగాలి అందరి మన్ననలూ అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. దైవ చింతన, ప్రశాంత చిత్తం కలిగిన చరణ్‌కి ఉన్న క్రమశిక్షణ వృత్తి పట్ల నిబద్ధత ఆయుధాల్లాంటివి. కచ్చితంగా భవిష్యత్తులో మన సినిమా కీర్తి పతాకాన్ని ఎగరవేసే మంచి చిత్రాలను తను అందిస్తాడని ఆశిస్తున్నాను అని అన్నారు. ప్రస్తుతం రామ్‌చరణ్ శంకర్ దర్శకత్వంలో భారీ చిత్రం చేస్తున్నారు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'గేమ్ ఛేంజర్' అనే టైటిల్ ఖరారు చేశారు. చరణ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం విడుదల చేశారు. ప్రస్తుతం ఈ చిత్రం టైటిల్ నెట్టింట వైరల్ అవుతోంది.



# తెలంగాణ యాసపై కీర్తి సురేశ్ కామెంట్స్

## షాక్ అయిన యాంకర్ సుమ

నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించిన దసరా సినిమా ఈనెల 30న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా నాని గత రెండు మూడు వారాలుగా దేశ వ్యాప్తంగా చక్కర్లు కొడుతున్నాడు. ఇక ఇటీవలే కీర్తి సురేష్ కూడా దసరా టీమ్ తో ప్రమోషన్ కార్యక్రమాల్లో జాయిన్ అయ్యింది. పాన్ ఇండియా రేంజ్ లో విడుదల కాబోతున్న ఈసినిమా కోసం తెలుగు రాష్ట్రాల బయట కూడా కీర్తి సురేష్ ఇతర యూనిట్ సభ్యులు ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తాజాగా సుమతో ఒక ఇంటర్వ్యూలో కీర్తి సురేష్ సందడి చేసింది. ఆ ఇంటర్వ్యూలో కీర్తి సురేష్ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. ఆ సమయంలోనే కీర్తి సురేష్ తెలంగాణ యాస గురించి చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తాయి. తెలుగు వారికే తెలంగాణ యాసలో మాట్లాడటం కాస్త ఇబ్బందిగా ఉంటుంది. అలాంటిది మీరు స్పైసీ గా ఉండే తెలంగాణ యాసను ఎలా నేర్చుకున్నారు అంటూ సుమ ప్రశ్నించింది. సుమ ప్రశ్నకు కీర్తి సురేష్ స్పందిస్తూ.. నాకు స్పైస్ టోలరెన్స్ అంటే ఇష్టం. నేను గుజరాత్ నుండి రాలేదు కదా.. చెన్నై నుండే కదా నేను వచ్చింది అంటూ ... చెప్పడంతో సుమ షాక్ అయ్యింది. మొత్తానికి సుమ, కీర్తి సురేష్ మధ్య సాగిన ఇంటర్వ్యూ చాలా ఫన్నీగా ఆకట్టుకునే విధంగా ఉంది.

# రామ్‌చరచ్‌తో కేక్ కట్ చేయించిన మంచు మనోజ్

మంచు మనోజ్ మరి రామ్ చరణ్ పుట్టిన రోజు కి ఏమి చేసాడో తెలుసా. మనోజ్, రామ్ చరణ్ మంచి స్నేహితులు కూడా కదా. అందుకని మనోజ్, తన అక్క లక్ష్మితో కలిసి ఒక కేక్ తీసుకొని నేరుగా రామ్ చరణ్ దగ్గరకి వెళ్ళాడు. తీసుకొని వెళ్ళటమే కాకుండా, ఆ కేక్ ని దగ్గరుండి రామ్ చరణ్ తో కట్ చేయించాడు. నా స్వీట్ బ్రదర్, అలాగే గ్లోబల్ స్టార్ అయినా రామ్ చరణ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు అని చెపుతూనే, నిన్ను చూస్తుంటే చాల గర్వంగా ఉంది మిత్రమా అని కూడా అన్నాడు. అయితే మూడేళ్ళ క్రితం పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన ఫోటో ఇప్పుడు పెట్టాడు ట్విట్టర్ లో మనోజ్. ఈమధ్య మంచు మనోజ్ వార్తల్లో వున్నాడు. కొన్ని రోజుల క్రితం తన అన్న విష్ణుతో గొడవపడి వీధికెక్కాడు. ఈరోజు ఒక మూవీ ఓపెనింగ్ కి వచ్చినప్పుడు తన అన్నతో గొడవపడిన విషయం గురించి ఏమి మాట్లాడను అన్నాడు. మళ్ళీ ఈరోజు రామ్ చరణ్ పుట్టిన రోజు కి అతని దగ్గరకి వెళ్లి శుభాకాంక్షలు చెప్పాడు.

# హాట్ కేకుల్లా దసరా సినిమా టిక్కెట్లు

## అడ్వాన్స్ బుకింగ్స్‌కు భారీ రెస్పాన్స్

నాచురల్ స్టార్ నాని హీరోగా వస్తోన్న తాజా మాస్ యాక్షన్ మూవీ దసరా. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నాడు. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇప్పటి కే విడుదల అయిన పాటలు టీజర్స్ ట్రైలర్ తో మంచి బజ్ క్రియేట్ చేసుకుంది ఈ మూవీ. ఇక ఈ సినిమా భారీ అంచనాలతో విడుదలకు రెడీ అవుతోంది. ఈ సినిమా మార్చి 30న విడుదల కానున్న నేపథ్యంలో ఈ సినిమాకి అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. దసరా సినిమా కి హైదరాబాద్ లో అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. బుక్ మై షో లో ఓ రేంజ్ లో బుకింగ్స్ అవుతున్నాయి. అందులో భాగంగా హైదరాబాద్లో ని సింగిల్ స్క్రీన్ లు మల్టీప్లెక్స్ లలో చాలా షోలు పూర్తిగా అమ్ముడయ్యాయి. దీంతో నానికి బి÷–గగెస్ట్ ఓపెనర్ అవ్వనుందని అంటున్నారు. తొలిరోజు టిక్కెట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. మార్చి 30 అంటే శ్రీరామ నవమి సెలవు రోజు కావడంతో ఈ టికెట్స్ బుక్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక నాని సినిమాకు నార్త్ లో కూడా మంచి ఓపెనింగ్స్ వచ్చే అవకాశం ఉంది. చూడాలి మరి నాని మొదటి పాన్ ఇండియా సినిమా ఏ రేంజ్ లో వసూళ్లను రాబట్టనుందో చూడాలి. దసరా సినిమాను తెలంగాణ కు చెందిన సింగరేణి నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న దసరా లో నాని కీర్తి సురేష్ తో పాటు మరో కీలకపాత్రలో కన్నడ నటుడు దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా ఓటీటీ రైట్స్ విషయానికి వస్తే.. నెటఫ్లిక్స్ తో పాటు హాట్ స్టార్ ఈ సినిమా డిజిటల్ రైట్స్ను దక్కించుకుందని తెలుస్తోంది. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. సత్యన్ సూర్యన్ ఫోటోగ్రఫి. ఇక ఈ సినిమా విషయానికి వస్తే సముద్రఖని సాయి కుమార్ జరీనా వహాబ్ కనిపించనున్నారు. ఈ సినిమాను శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు తమిళం కన్నడ మలయాళం హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in